క్లుప్తంగా

గ్రామదేవతకు ముర్రాటలు సమర్పణ



ముర్రాటలు సమర్పిస్తున్న మహిళలు

లావేరు: బెజ్జిపురం గ్రామదేవత దుర్గమ్మతల్లికు గ్రామస్తులు ఆదివారం ముర్రాటలు సమర్పించారు. ప్రతీ ఇంటి నుంచి మహిళలు ముర్రాటలు తీసుకొని వెళ్లి గ్రామదేవతకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన



చిరుధాన్యలను అందజేస్తున్న దృశ్యం

జి.సిగడాం: చిరుధాన్యాల సాగుతోనే రైతులు అధిక దిగుబడులతోపాటు మెరుగైన ఆరోగ్యం పొందగలరని ప్రకృతి వ్యవసాయ నేచురల్ మాస్టర్ ట్రైనర్ రాజేశ్వరమ్మ అన్నారు. సర్వేశ్వరపురం గ్రామంలో చిరుధాన్యాల సాగు, లాభాలపై రైతులకు ఆదివారం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు లభించే సహజ వనరులను వినియోగించి వివిధ రకాల ద్రావణాలు, కషాయాలను తయారు చేసుకుంటే సుస్థిర వ్యవసాయంతో సురక్షిత ఆరోగ్యం సాధించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా పలువురికి చిరుధాన్యాలను అందజేశారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతికి సంతాపం



అంబటి నర్సింహులు (ఫైల్)

శ్రీకాకుళం రూరల్: తండేవలస గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబటి నర్సింహులు (63) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈయన ఎంపీటీసీ సభ్యుడుగా, వైఎస్సార్‌సీపీ మండల విప్‌గా పనిచేశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నర్సింహలు మృతిపై మంత్రి ధర్మాన ప్రసాదరావు తదితరులు సంతాపం తెలియజేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: పేదల సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ అన్నారు. చీడిపేట గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతోందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, సర్పంచులు సాకేటి నాగరాజు, చిత్తిరి మోహన్ ఉన్నారు.

కళలను గౌరవించాలి



ధ్రువీకరణ పత్రాలతో పిల్లలు

శ్రీకాకుళం కల్చరల్: చిన్నతనం నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, కళల గురించి తెలియజేయాలని శివశ్రీ నృత్య కళానికేతన్ గురువు డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్ అన్నారు. 40 రోజులుగా బొందిలీపురం వంశధార క్వార్టర్స్‌లోని నృత్యకళానికేతన్‌లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 150 మంది పిల్లలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

వసతి గృహాల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోండి

జి.సిగడాం: వసతి గృహల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించారని జి.సిగడాం, సంతవురిటి బీసీ వసతి గృహాల వార్డెన్లు లోలుగు సూకరాజు, గుంటుకు ప్రభాకరావు అన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థి వసతి గృహంలో చేరేందుకు ఆసక్తి చూపాలన్నారు. సంతవురిటి, జి.సిగడాం హాస్టళ్లలో సీట్లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన విద్యార్థులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



శ్రీకాకుళం అర్బన్: మాట్లాడుతున్న సువ్వారి సువర్ణ



శ్రీకాకుళం అర్బన్: విజేతలతో అధికారులు



లావేరు: బహుమతులు అందజేస్తున్న శ్రీనివాసరావు

ఉత్సాహాన్ని నింపిన విజ్ఞాన శిబిరాలు



శ్రీకాకుళం అర్బన్: విజేతలతో అతిథులు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువర్ణ
- ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

శ్రీకాకుళం అర్బన్: గ్రంథాలయాల్లో 35 రోజుల పాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. శ్రీకాకుళంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి విజ్ఞాన శిబిరాలు చిన్నారుల్లో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపాయన్నారు. విజ్ఞాన శిబిరాలను రాష్ట్ర ప్రభుత్వం 35 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువు, ఆటలు, డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, పాటలు, విజ్ఞానంపై పిల్లలకు అవగాహన కలిగిందన్నారు. అలాగే శిబిరాలకు పిల్లల హాజరు కావడంతో కొత్త స్నేహితులు పరిచయమయ్యారన్నారు. అనంతరం నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సువ్వారి సత్యనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు టి.ఎర్రమ్మ, ఎస్.ఈశ్వరరావు, ఎస్.సాయికృష్ణ, రెడ్డి లలిత, ఎల్.కృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.వి.జి.శంకరరావు, గ్రంథాలయ అధికారి ఎస్.వి.రమణమూర్తి, కె.చిరంజీవి, టి.రాంబాబు, పి.ఈశ్వరరావు, పి.భానుమతి, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మురపాకలో..

లావేరు: మురపాక శాఖాగ్రంథాలయంలో గత నెల ఐదో తేదీ నుంచి జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు ముగిశాయని గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు చెప్పారు. విజ్ఞాన శిబిరాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ సహాయకుడు పి.షణ్ముఖరావు ఉన్నారు.

శ్రీకాకుళం అర్బన్: విజ్ఞాన శిబిరాలతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, పుస్తక పఠనంపై ఏకాగ్రత పెరుగుతుందని జిల్లా రిజిస్ట్రార్ కె.మన్మథరావు అన్నారు. బలగ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రభుత్వం, గ్రంథాలయాల అధికారులను అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేన, జర్నలిస్ట్ కె.వేణుగోపాల్, కవి భోగెల ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ఆబోతుల రామ్మోహన్‌రావు, సంగీతం మాస్టారు ఎస్.ఈశ్వరరావు, సహాయకురాలు అనిత ఉన్నారు.

అభివృద్ధికి ప్రాధాన్యం



రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన

- మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండల పరిధిలోని శాస్త్రులపేట నుంచి శానివాడ వరకూ నిర్మించిన 5.10 కిలోమీటర్ల సీసీ రోడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.2 కోట్ల 69 లక్షల 50 వేల మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు తగిన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చెరువులు అభివృద్ధి పనులు చేపట్టడంతో రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉందన్నారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ రూ. రెండు వందల కోట్లతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇది పూర్తయితే ఈ ప్రాంతంలో మూడు పంటలు పండించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. రైతులు వరిసాగుపై కాకుండా ఇతర వాణిజ్య పంటలపై దృష్టి సారించాలన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీలు అంబటి నిర్మల, గొండు రఘురామ్, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, సర్పంచ్ రుప్ప లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు క్రిష్ణ, బాణ నర్సింగరావు, అల్లు లక్ష్మీనారాయణ ఉన్నారు.

37 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

రణస్థలం: రక్తదానానికి యువత ముందుకు రావాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. ఒకరి రక్తదానం నలుగురికి ప్రాణదానంతో సమానమన్నారు. రణస్థలం గ్రామంలో యూ ట్యూబ్ స్టార్ రమణరాక్ (మహంతి రమణ) నేతృత్వంలో ఇడదాసుల సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 37 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండు ఎండను సైతం లెక్కచేయకుండా యువత రకదానానికి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, జె.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్, ఇడదాసుల సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఇ.తిరుపతిరాజు, సేవా ఫౌండేషన్ సభ్యులు పసుపురెడ్డి సంతోష్, చోడిశెట్టి కనకరాజు, కూనిబిల్లి సత్యారావు, ఖండపు మణికంఠ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

నేడు జేవీకే కిట్లు పంపిణీ



జేవీకే కిట్లను పరిశీలిస్తున్న దృశ్యం

రణస్థలం: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని ఎంఈవో ఎ.త్రినాథరావు తెలిపారు. జె.ఆర్.పురం హైస్కూల్లోని స్టాక్ రూంలో భద్రపరిచిన 8,539 కిట్లను మండలంలోని 126 పాఠశాలలకు తరలించామన్నారు. జె.ఆర్.పురం హైస్కూల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ చేతుల మీదుగా కిట్ల పంపిణీ చేపడతామన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

జల జీవన్‌మిషన్ పనుల పరిశీలన



మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

జి.సిగడాం: మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి అన్నారు. పెనసాం, జిడిపాలెం గ్రామాల్లో జరుగుతున్న జల జీవన్‌మిషన్ పనులను ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బోర్లు పాడైతే తమకు సమాచారం వచ్చిన 24 గంటల్లోనే మరమ్మతులు చేపడతామన్నారు. సర్పంచులు తొత్తడి రామారావు, ముద్దాడ గౌరీ, మావిడి శ్రీనివాసరావు, మహదాస్యం నారాయణ ఉన్నారు.

నేటితో ముగియనున్న ప్రతిష్ఠాపన మహోత్సవాలు

అరసవల్లి: నగరంలోని ప్రశాంతినగర్ కాలనీలో గల సమర్థ సద్గురు సాయినాథుని మందిరంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీసుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారంతో ముగియనున్నాయని ఆలయ నిర్వాహకుల కమిటీ సభ్యులు ప్రకటించారు.

ఈ మేరకు ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అగ్నిప్రతిష్ఠాపన, విశేష హోమాలు, అనంతరం విశేష పూజలను చేయించారు. సోమవారం సాయంత్రం నిర్వహించే పూర్ణాహుతి,శాంతి కళ్యాణం తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని ప్రకటించారు.

క్రికెట్ టోర్నీ విజేత చిలకపాలెం



చిలకపాలెం జట్టుకు జట్లుకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో వారం రోజులుగా యువత నిర్వహించిన వైఎస్సార్ సమ్మర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 51 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో చిలకపాలెం, అల్లినగరం జట్లు తలపడగా చిలకపాలెం విజేతగా నిలిచింది. విజేతలకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి బహుమతులు అందజేశారు.

విన్నర్ జట్టు చిలకపాలెంకు రూ. 40 వేలు, ట్రోఫీ, రన్నస్ జట్టు అల్లినగరం జట్టుకు రూ. 20 వేలు, ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, నాయకులు తుగటి రమణ, కూనపు నరసింహరావు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



జరిమానా రాస్తున్న ఎస్సై లక్ష్మణరావు

శ్రీకాకుళం క్రైమ్: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్.లక్ష్మణరావు అన్నారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిబంధనలు పాటించని ద్విచక్ర వాహనదారులకు ఐదు రోజులుగా ఫైన్లు విధిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే ఆదివారం రాత్రి ఏడు గంటలకు నగరంలోని రామలక్ష్మణ కూడలి దరి పెట్రోల్ బంక్ (పాత దీపమహల్) వద్ద త్రిబుల్ రైడింగ్, వితౌట్ ఇన్సూరెన్సు, సెల్‌ఫోన్ డ్రైవింగ్ తదితర వాటికి 18 ఫైన్లు విధించామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఒక కేసు నమోదు చేసినట్టు చెప్పారు. రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించామన్నారు.

నిరంతరం సాయి నామస్మరణ చేయాలి



సభలో పాల్గొన్న సత్యసాయి సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: నిరంతరం సత్యసాయి నామ స్మరణ చేస్తూ ఆయన ఆదేశాలను త్రికరణ శుద్ధిగా ఆచరించేవారే నిజమైన భక్తులని విశాఖకు చెందిన డాక్టర్ టి.సమీర్ నందన్ అన్నారు. స్థానిక సత్య సాయి పెద్దమందిరంలో ఆదివారం సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారి విద్యార్థులందరూ దేశంలో ప్రతి పట్టణంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పెద్దమందిరం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందవరపు ప్రసాద్, సమితి కన్వీనర్ కె.మురళీకృష్ణ, జోనల్ కన్వీనర్ పి.నాగేశ్వరరావు, ప్రోగ్రామ్ అనుసంధానకర్త ఎం.జనార్దన్‌రావు, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ సూర రామచంద్రరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

జి.సిగడాం: జి.సిగడాం ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 267 మంది దరఖాస్తు చేసుకోగా 256 మంది పరీక్షకు హాజరైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యుల్ లెంక తెలిపారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకా రం ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఎంఈఓ ఎన్. శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 7.30 గంటలకు పాఠశాలలు తెరవాలన్నారు. ఉదయం 8.30 నుంచి 9 గంటల మధ్యలో రాగి జావ ఇవ్వాలన్నారు. ఉద యం 11.30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టిన తరువాత విద్యార్థులకు ఇళ్లకు పంపించాలన్నా రు. సోమవారం పాఠశాలలు తెరిచే రోజున విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయాలన్నారు.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న జె.జె.మోహన్‌రావు, బొడ్డేపల్లి మోహన్‌రావు

ఆమదాలవలస: పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆమదాలవలస సిటిజన్ ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.జె.మోహన్‌రావు, బొడ్డేపల్లి మోహన్‌రావు అధికారులను కోరారు. సిటిజన్ ఫోరం కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారిని ఆక్రమించి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్పిస్తున్న కొంతమంది ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని కోరారు. నడిరోడ్డుపై మాంసం విక్రయాలతో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. తోపుడు బండ్లు, పండ్ల వ్యాపారులకు ప్రత్యేక స్థలం కేటాయించేలా మున్సిపల్, పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



సత్సంగంలో పాల్గొన్న భక్తులు

బూర్జ: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సత్యసాయి సేవా సభ్యుడు, పాలకొండ ప్రతినిధి ఎస్.వి.రమణ అన్నారు. మండలంలోని పెద్దపేటలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దివ్య జీవన ప్రథమ సత్సంగ ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.వి.రమణ మాట్లాడుతూ మోక్షానికి గల తొమ్మిది మార్గాలను వివరించారు. పార్వతీపురానికి చెందిన కంచుమోజు రామ్మోహన్ రావు, పెద్దపేట డి.యోగేశ్వరరావు, తెట్టంగి కె.సత్యనారాయణ, వి.స్వామినాయుడు పాల్గొన్నారు.

జమాఖర్చుల వివరాలు వెల్లడి



జమ, ఖర్చుల వివరాలు తెలియజేస్తున్న కమిటీ ప్రతినిధులు

పాతపట్నం: నీలమణిదుర్గ అమ్మవారి పెద్దపండగలు అందరి సహకారంతో విజయవంతం అయ్యాయని ఉత్సవ హెడ్ కమిటీ ప్రతినిధులు అన్నారు. స్థానిక జగన్నాథ స్వామి ఆలయంలో ఉత్సవ జమ, ఖర్చులపై ఆదివారం గ్రామ సభ నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ప్రజల పూర్తిస్థాయి కృషితోనే పది రోజుల పాటు పండగలు ప్రశాంతంగా జరిగాయన్నారు. అందరికీ హెడ్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం ఉత్సవాలకు చందాల రూపంలో రూ.1.30 కోట్లు, ఖర్చు రూ. 1,03,70,000 అయిందని హెడ్ కమిటీ సభ్యులు తెలిపారు. రూ.26.30 లక్షలు మిగిలి ఉన్నాయన్నారు. సమావేశంలో హెడ్ కమిటీ సభ్యులు లింగాల మధుబాబు, రవి కుమార్, కాళ్ల రాజు, నూలు బుజ్జి, పైల లక్ష్మయ్య, బాబ్జీ, మల్లికార్జునరావు, పెద్దింటి అప్పారావు, నూలు ఈశ్వరరావు, కె.యరకయ్య, మధుబాబు, మెట్ట రామారావు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ట



వేద పండితుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: మండలంలోని మబగాం పంచాయితీ పూనివానిపేటలో సీతారాముల విగ్రహాలను గ్రామస్తులు ఆదివారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు ప్రత్యేక పూజాకార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. బ్రహ్మశ్రీ శృంగారం లక్ష్మీ ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తన సోదరుడు రాందాస్‌తో కలసి హాజరయ్యారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా వేద పండితులను ఎమ్మెల్యే కృష్ణదాస్ సత్కరించారు.

చెవిటమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం



ఘటాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట గ్రామంలో చెవిటమ్మ తల్లి గ్రామదేవత ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి.

మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. మహిళలు ఘటాలతో అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు చేపట్టారు.